**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.11.10.2018.**

# భవానీ సేవాదళ్ సేవలు ప్రారంభం - సిబ్బందికి సూచనలు ఇచ్చిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ది. 10. 10. 2018 నుండి ది. 18. 10. 2018 వరకు జరిగే దసరా వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు విచ్చేసే దివ్యాంగులు మరియు వృద్దులకు అసౌకర్యాలకు గురికాకుండా వారికి సేవలు అందించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం 120 మంది పోలీస్ సిబ్బందితో భవానీ సేవాదళ్‌ను నూతనంగా ఏర్పాటు చేసిన సిబ్బందిని పోలీస్ కమీషనర్ గారు వారి సేవలను ది. 10. 10. 2018 నుండి వినియోగించడం జరిగింది. ఈ క్రమంలో భవానీ సేవాదళ్ సిబ్బందిని అధిక మోత్తంలో భక్తుల అసౌకర్యం కలగకుండా ఉండేందకు ముఖ్యమైన ప్రదేశాలలో అనగా అంతరాలయం, హోంటర్నింగ్, ప్రసాదం కౌంటర్లు వద్ద ఉంచడం జరిగింది.

ది. 10. 10. 2018న రాత్రి నగర పోలీస్ కమీషనర్ గారు భవానీ సేవాదళ్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి దర్శనానికి వచ్చు దివ్యాంగులు, వృద్ధులు మరియు మహిళలకు తగు చేయతనందించ వలసినదిగా సూచించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, లా & ఆర్డర్-2 ఏడిసిపి శ్రీ నవాబ్ జాన్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ యల్.టి.చంద్రశేఖర్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--